అనునిత్యం జనపక్షం
www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

ఆదివారం 08 జనవరి 2023

ప్రయివేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జన్నారం

ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఆకర్షించేవిదంగా వ్యవహరించటం మానుకోవాలని ఎన్ఎస్ఎఫ్ (నవతరం స్టూడెంట్ ఫెడరేషన్) జిల్లా ఉపాధ్యక్షుడు దవనపల్లిలి సాయి చరణ్ అన్నారు. శనివారం స్థానిక ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం మండలంలో గల 10వ తరగతి విద్యార్థులందరిని మొటివేషనల్ తరగతుల పేరుతో ఒక్క దగ్గరకు చేర్చి జిల్లా కేంద్రంలోని ఒక ప్రయివేటు కళాశాలలో చేరాలంటే కార్యక్రమం చివరలో విద్యార్థులకు పిలుపునివ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం, ప్రయివేటు ప్రవేశాల కోసం ఎలాంటి నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టటం సరికాదన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా చేయాలి కానీ ఇప్పటి నుండే ఇలా వారి మైండ్‌లో కాలేజీల గురించి నూరిపోయడం సరికాదని అన్నారు. సమావేశంలో గణేష్, వంశీ, అజయ్, మహేష్ పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్, టెన్త్ స్పెషల్ అడ్మిషన్స్

నవతెలంగాణ-కాసిపేట

ఓపెన్ ఇంటర్, టెన్త్ స్పెషల్ అడ్మిషన్స్‌కు మరో అవకాశాన్ని తెలంగాణ విద్యా శాఖ ఇచ్చిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, మూడు నెలల్లో ఓపెన్ ఇంటర్, టెన్త్ పూర్తి చేసే అవకాశం ఉందని ముత్యంపల్లి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రాథోడ్ రమేశ్ తెలిపారు. ఏప్రిల్, మేలో పరీక్షలు ఉంటాయన్నారు. దీనిలో భాగంగా స్పెషల్ అడ్మిషన్స్ కింద తెలంగాణ విద్యాశాఖ ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్లకు మరో అవకాశం ఇచ్చిందన్నారు. స్పెషల్ అడ్మిషన్స్ కింద జనవరి 19 వరకు ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్ అయ్యేందుకు అవకాశం ఉందని, వెంటనే మీ సేవా, ఆన్‌లైన్ కేంద్రాల్లో అడ్మిషన్ ఆన్‌లైన్ చేసి, అడ్మిషన్ ఫీజు చెల్లించి, తిరిగి అధ్యాయన కేంద్రంలో ఫారాలు అందించి అడ్మిషన్ పొందాలని సూచించారు. ఇంటర్ వన్ సిట్టింగ్ చేయవచ్చన్నారు. అన్ని గ్రూపులు, మీడియంలలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్ల కోసం ముత్యంపల్లి ఓపెన్ స్కూల్ సెంటర్లో సంప్రదించాలని లేదా 8639648877 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పోలీస్ పోటీ పరీక్ష అభ్యర్థులకు న్యాయం చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి గేడం టీకానంద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ మొండి వైఖరి వీడి ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టికానంద్ అన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ కలెక్టరేట్ ఏవో రఫత్ హుస్సేన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1600-800 మీటర్ల రన్నింగ్ క్వాలిఫై అయిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు అనుమతించాలని, హైకోర్టు ఉత్తర్వులను అనుసరించాలన్నారు. అలాగే మల్టిపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. పరీక్షలో తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలపాలని అన్నారు. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ తప్పుడు నిర్ణయాల మూలంగా మోసపోతున్న వేలాదిమంది నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయారన్నారు. డిజిటల్ విధానంలో కాకుండా, పాత పద్ధతిలోనే ఎత్తు కొలవాలన్నారు. సివిల్, ఫైర్ మెన్, కమ్యూనికేషన్ విభాగల్లో బెస్ట్ ఆఫ్ టూ ఈవెంట్స్ అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, జిల్లా నాయకులు పురుషోత్తం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వరినారు పట్ల జాగ్రత్తలు అవసరం

- కాగజ్‌నగర్ వ్యవసాయాధికారి రామకృష్ణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ప్రస్తుతం తగ్గుతున్న ఉష్ణోగ్రతల దృశ్యా వరివారును కాపాడుకునేందుకు రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని కాగజ్‌నగర్ వ్యవసాయాధికారి రామకృష్ణ సూచించారు. శనివారం ఆరేగూడ, మోసం గ్రామాల్లో వరి నారు మడులను పరిశీలించారు. ఏఓ మాట్లాడుతూ వరినారుకు సాయత్రం నీరు పెట్టి ఉదయం తీసివేసి తిరిగి కొత్తనీరు పెట్టాలని సూచించారు. నారు మడికి కోళ్ళ, పశువులు, గొర్రెల ఎరువు, వర్మీకంపోస్టు నేయడం వల్ల నారు తొందరగా పెరగడంతోపాటు చలి తీవ్రతను తట్టుకుంటుందని తెలిపారు. రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తగ్గినప్పుడు చలి తీవ్రత పెరిగి నారు ఎర్రబడటం, సరిగ్గా ఎదగక పోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు వరిలో డీఏపీకి బదులుగా పీఎస్‌బీని వాడాలని, ఒక డీఏపీకి బదులు పీఎస్ బీని ఉపయోగించి భూమిలో ఉన్న డీఏపీని బయటకు తీయాలని తెలిపారు. సస్యరక్షణ చర్యలు, చీడపీడల విషయంలో వ్యవసాయ శాఖ దారిని సంపుదిచాలని కోరారు.

నర్సరీలలో కొత్త మొక్కలు పెంచాలి

నవతెలంగాణ-జన్నారం

హరితహారం కార్యక్రమంలో వినియోగించేందుకు నర్సరీలలో కొత్త మొక్కల పెంపకాన్ని చేపట్టాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ దత్తారావు సూచించారు. శనివారం మండలంలోని చింతగూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ నర్సరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆ నర్సరీలో కొత్త మొక్కల పెంపకానికి చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వచ్చే హరితహారం కార్యక్రమంలో నర్సరీలో పెంచే కొత్త మొక్కలను వినియోగిస్తామని ఆయన వివరించారు. నర్సరీ నిర్వహణ బాగుందని, సర్పంచ్ కార్యదర్శులను అభినందించారు. వచ్చే హరితహారానికి పూర్తిస్థాయిలో మొక్కలను సిద్ధం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రవీందర్, చింతగూడ సర్పంచ్ ఆరె జ్యోతి శిరీష్, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి, టీఏ తిరుపతి పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి నిర్వహించాలి

నవతెలంగాణ-తాండూర్

ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏఎంసి గ్రౌండ్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపంటలు ఇల్లు చేరి ప్రతీ కుటుంబం సంతోషాల మధ్య గడిపే పండగని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు రంగవల్లులతో పచ్చని తోరణాలతో కలకలలాడాలని ఆయన ఆకాంక్షించారు. సాంప్రదాయబద్ధంగా పిండి వంటల తయారితో సంక్రాంతి పండుగ జరుపుకునే వేల అధికారులు కల్తీ వ్యాపారాలను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ హాస్టల్‌లో ఉంటున్న మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు రెన్యూ పవర్ సోలార్ కంపెనీ ఆధ్వర్యంలో బ్లాంకెట్లను పంపిణీ చేశారు. సైట్ ఇంజనీర్ గాడి గణేష్ చేతుల మీదుగా బాలికలకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అందె నాగ మల్లయ్య, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, ఎస్ఎంసీ చైర్మన్ కూకట్ల రాజేశ్ పాల్గొన్నారు.

నేడు జిల్లాకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి రాక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి ముందస్తు సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లాకు రానున్నట్లు మంత్రి కార్యాలయ వర్గం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 1:30కు జిల్లా కేంద్రంలోని టాటియా గార్డెన్‌లో ఏర్పాటు చేసే ప్రజాప్రతినిధుల అధికారుల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

పెద్దనపల్లిలో డీపీఓ పర్యటన

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీలో జిల్లా ఇన్‌చార్జి డీపీఓ ఫణిందర్ రావు పర్యటించారు. ఈ సంధర్భంగా గ్రామ పంచాయతీలో పరిశుభ్రత, పారిశుధ్యం, మొక్కలను, పంచాయతీ కార్యాలయంలోని వాటర్ ప్లాంట్ నిర్వాహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేముల కృష్ణ, ఎంపీఓ నాగరాజు, వార్డు సభ్యులు కొత్త రమేశ్, పంబాల తిరుపతి, కారోబారి మురళి, గ్రామస్తులు బన్న శ్రీనివాస్, శ్రీధర్‌లు ఉన్నారు.

విద్యాభివృద్ధికి పూర్తి సహకారం

- జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



జిల్లాలో విద్యారంగం అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందజేస్తామని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కోనేరు కృష్ణారావు అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సౌజన్యంతో జిల్లా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, స్వచ్ఛందంగా టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని, పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల టాలెంట్ టెస్టు పరీక్షా పత్రాన్ని విడుదల చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి టాలెంట్ టెస్ట్ దోహదం చేస్తాయన్నారు. టాలెంట్ టెస్ట్‌లో వంద మార్కులకు గాను 76 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్.అశ్విత్ (జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బురుగూడ), 64 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన కే వెంకటేష్(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సలుగుపల్లి), 60 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులు సిహెచ్ అంజన్న(జడ్పీఎస్ఎస్ రాస్పల్లి), జి.రాహుల్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సలుగు పల్లి), డి.అంజన్న (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగూడ), వి జస్వంత్ (జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చేడ్వాయి) లకు జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగాధిపతి మిర్యాల ఉదయ బాబు, మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి, జిల్లా సోషల్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుల్లపల్లి రవిశంకర్, జరుపుల లాలాజీ, గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, ఏటుకూరి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, మామిడిపల్లి రాధాకృష్ణ, ఎనగంటి బిక్షపతి, కటకం మధుకర్, నజీర్ అహ్మద్, ఆడే సింధుజ, సాదు రాజేందర్, ఒరగంటి గంగారం, జి.శ్రీనివాస్, రవీందర్ యాదవ్, డి ప్రకాష్, నాగరాణి, విజయలక్ష్మి, పద్మజ పాల్గొన్నారు.

ప్రతి నెల 5న దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ డే

- ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్
- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల 5వ తేదీన ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించి దివ్యాంగుల దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారాం చూపుతామని ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ 214వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా మహిళ, శిశ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయితో కలిసి హాజరై కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్‌లో ఉన్న అర్హులైన దివ్యాంగులకు పింఛన్‌లు అందించడం జరుగుతుందని, బ్యాంకు రుణాలు, ఉపాధి హామీ పథకం పనులు, రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అర్హులైన దివ్యాంగులకు అవకాశం కల్పిస్తామన్నారు. వైకల్యం శాతం తక్కువగా ఉన్న వారికి స్వచ్ఛంద సంస్థలతో కలిసి మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. సదరం ప్రకారం జిల్లాలో 6 వేలకు పైగా దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. చింతల మానేపల్లి మండలాన్ని సర్వే కొరకు ఎంపిక చేయడం జరిగిందని, దివ్యాంగులు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, అర్హులైన దివ్యాంగులకు బస్సు పాసులు, కావలసిన పరికరాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, డీపీఎం యశోద పాల్గొన్నారు.

వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మునిసిపల్ కార్మికులకు గత నెల వేసిన వేతనాలలో 30 మంది కార్మికులకు ఇంకా రాలేదని అదేవిధంగా రెండు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ కోరారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి డిమాండ్ చేస్తూ శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఆర్ కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించలేదని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ లేకపోవడంతో ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్తే కనీసం మందులు కూడా ఇవ్వడంలేదన్నారు. మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో పిల్లల ఫీజులు కట్టుకోలేకపోతున్నామని, పండగ సందర్భంగా కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అడిషనల్ కలెక్టర్ చౌహత్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ ఎస్పీఎం నుంచి రావాల్సిన డబ్బులు రాగానే పూర్తిగా ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లిస్తామని, పట్టణ ప్రగతి డబ్బులు రాగానే మున్సిపల్ కార్మికులకు ముందుగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో శంకర్, జి.సంజీవ్, శంకరమ్మ, మల్లేష్, రమేష్, లక్ష్మి, తిరుపతి మహేందర్ పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 13,14వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నెగూడసాగర్ రోడ్డులోని బీఎంఎస్ సార్థ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతికుమారి, సోయం ఇందురావు మాట్లాడుతూ మహాసభలు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కారానికి మహాసభల్లో మార్గం చూపుతుందని, జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రులతో పాటు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మహాసభలో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య, జిల్లా బాధ్యులు రమేష్, హేమంత్ షిండే, ఉషన్న, నరేందర్, ఆసిఫాబాద్ మండల బాధ్యులు ఉపేందర్, తిరుపతి, వినోద్, వెంకటేష్, సోనిలాల్, ప్రేమల పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట్

ఆయుష్మాన్ భారత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తెలంగాణలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌లు ఉమ్మడిగా తెలంగాణలోని నిరుపేద, మధ్యతరగతి వారికి ఆయుష్మాన్ కార్డు అప్లికేషన్ ఉచితంగా చేయడానికి కామన్ సర్వీస్ సెంటర్‌కు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. మండల, మున్సిపాలిటీ ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డు నమోదు కార్యక్రమంను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లోని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, లింక్ ఉన్న మొబైల్ తీసుకొని దగ్గరలోని సీఎస్సీ కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, జిల్లా సీఎస్సీ మేనేజర్ ప్రదీప్, లక్షెటిపేట్ మండలం ఆయుష్మాన్ భారత్ ఇన్‌చార్జి బిరుదుల సంతోష్, సీఎస్సీ కేంద్రం నిర్వాహకులు బుర్ర తిరుపతి పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జీ రవీంద్ర శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం ఆన్ లైన్ విధానంలో కోర్టు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా కోర్టులో తమ తరఫున లాయర్‌లను పెట్టుకోలేని పరిస్థితిలో ఉంటే వారికి ఉచిత న్యాయ సహకారం లభిస్తుందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ జడ్జి వెంకటేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భువనగిరి సతీష్ బాబు, అడ్వకేట్లు రాజీవ్‌రెడ్డి, నరహరి, విద్యాసాగర్ వాంకిడి సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను శనివారం టౌన్ సీఐ రవీందర్ ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలపేతం కావడానికి టీఎస్ యుటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనేక సామాజిక కార్యక్రమంలో ముందుండడమే కాకుండా పేద బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిపాల్, శివానంద, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మండల నాయకులు నయీమ్, రవి, అతిక్, సంతోష్, శేఖర్, పాల్గొన్నారు.

టాస్క్ భవిష్యత్తును మారుస్తుంది

- ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టాస్క్ డిగ్రీ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తును అందంగా మారుస్తుందని టాస్క్ ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య అభిప్రాయపడ్డారు. శనివారం ఆదర్శ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు టాస్క్‌పై కెరీర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సాఫ్ట్ స్కిల్స్ కలిగి ఉంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం ఉంటుందన్నారు. విజయానికి ముందు వినయం ఉంటే, పతనానికి ముందు పొగరుంటుందనే విషయం విద్యార్థులు గ్రహించి తదనుగుణంగా నడుచుకోవాలన్నారు. పుస్తకాలు చదివితే మాటలు నదుల్లా ప్రవహిస్తాయని, అవి జీవిత సత్యాన్ని తెలియజేసే స్నేహితుల వంటివని పేర్కొన్నారు. పుస్తకాల అధ్యయనం ద్వారా విజ్ఞానం లభిస్తుందని, పుట్టుక సాధారణమైనా వ్యక్తిగత ఎదుగుదలలో మరణం చరిత్రగా మార్చుకునేందుకు ప్రతీ ఒకారు ఇష్టపడి కష్టపడాలని సూచించారు. ఈ వెబినార్‌లో భాగంగా మానవ విలువలను అర్థం చేసుకోవడం, సమాజంపై సరైన అవగాహన, చదువుతో పాటు నైపుణ్యాలను జోడించడం, వ్యవస్థాపకత, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ స్వామి పాల్గొన్నారు.

సీఎంఓఏఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏవి రెడ్డి ఘన విజయం

నవతెలంగాణ-నస్పూర్

దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అపెక్స్ ఎన్నికలలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పోటీ చేసిన డిప్యూటీ జీఎం, ఆర్కే5, 6 గ్రూప్ ఏజెంట్ ఏవి. రెడ్డి ఘన విజయం సాధించారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా గెలుపొందిన ఏవి రెడ్డిని ఆర్కే5 గని మేనేజర్, ఉద్యోగులు సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రెసిడెంట్‌గా డి.ఎస్ సింగ్, జనరల్ సెక్రెటరీగా సర్వేశ్ సింగ్, మరో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సంజయ్ కుమార్ సింగ్ గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన సీఎంఓఏఐ అపెక్స్ కార్యవర్గానికి శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీర్, సభ్యుల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, ఫిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, ఇంజనీర్ సందీప్, అండర్ మేనేజర్‌లు ఎల్లయ్య, వినయ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, ఇంచార్జి ఆఫీస్ సూపరిండెంట్ మధనయ్య, శ్రీరాంపూర్ సింగరేణి అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మెరిట్ లిస్టుపై అభ్యంతరాలుంటే తెలపాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు ప్రాతిపదికన వైద్యాధికారులతోపాటు ఇతర సిబ్బంది నియామకం కోసం గతంలో జారీచేసిన నోటిఫికేషన్ ఆధారంగా మెరిట్ లిస్ట్ అందుబాటులో ఉంచామని ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా వైద్యాధికారి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెరిట్ లిస్ట్ నోటీస్ బోర్డులో ఉంచామని లేదా ఆసిఫాబాద్.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, అభ్యంతరాలను ఈ నెల 9,10 తేదిల్లో జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మండల స్థాయి ఇంగ్లీష్ నైపుణ్య పోటీలు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని లంబాడితాండ(ఎస్) పాఠశాలలో ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. గ్రామీణ విద్యార్థులలో ఇంగ్లీష్ నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా పోటీలు నిర్వహించినట్టు ఎల్టా కన్వీనర్ అంజత్ పాషా తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటారు. స్పెల్ విజార్డ్ పోటీలలో ప్రథమ స్థానంలో కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి కె.సాత్విక్, ద్వితీయ స్థానంలో కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి టీ.తేజస్విని నిలిచారు. స్టోరీ టెల్లింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో జడ్పీహెచ్ఎస్ ధర్మారావుపేట విద్యార్థి ఎం.రిషిక, ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి విద్యార్థి జి నరేందర్ గెలుపొందారు. కార్యక్రమంలో ఎల్టా కన్వీనర్ అంజత్ పాషా, హెచ్ఎం నెన్నెల లచ్చయ్య. ఉపాధ్యాయులు కడుదుల శ్రీనివాస్, కరుణ శ్రీ పుష్పలత, అరుణ కుమారి, సరిత, కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి వితరణ

నవతెలంగాణ-తాండూర్

మంచిర్యాల జెడ్పీ హెచ్ యస్ లో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బొమ్మెర రాజమౌళి బెల్లంపల్లి లోని తనమిత్రుడు ప్రమోద్ కుమార్ ద్వారా స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లైబ్రరీకి రూ.10వేల విలువచేసే జేఈఈ, ఐఐటి పుస్తకాలను అందజేశారు. పుస్తకాలను శనివారం బెల్లంపల్లి మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కళాశాల లైబ్రేరియన్ ఎండీ కౌసర్‌కు ప్రమోద్ కుమార్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు మిట్టా రమేష్, శ్రీరామ వర్మ పాల్గొన్నారు.

జాతర పనులు ముమ్మరంగా చేయాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఈ నెల 21న నిర్వహించే కేస్లాపూర్ నాగోబా జాతర పనులను యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలని ఉట్నూర్ ఆర్డీఓ కదం సురేష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన కేస్లాపూర్‌ను సందర్శించారు. నాగోబా ఆవరణలో జరుగుతున్న గ్రౌండ్ లెవెలింగ్, అర్‌డబ్ల్యూఎస్ తదితర పనులను పరిశీలించారు. వివిధ శాఖలకు అప్పగించిన పనులను ముమ్మరంగా పూర్తి చేయాలని సూచించారు. అర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈ శ్రీకాంత్ వటవృక్షం వద్ద బురదమయంగా కాకుండా అంతర్గత సిమెంట్ పైప్ లైన్ కోసం పనులు చేయడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహసీల్దార్ ముంజం సోము, సర్పంచ్ రేణుక నాగనాథ్ ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రేఖ నాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 18న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అజయ్ బాబు ఎస్సై శంకర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, కౌన్సిలర్లు కురుమ శ్రీనివాస్, కావలి సంతోష్, కోఆప్షన్ సభ్యులు బండారి కిషోర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు పరిమి సురేష్, షబ్బీర్ పాషా అమనుల్లా ఖాన్, మున్సిపల్ కమిషనర్ రత్నాకర్ రావు, వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

చిన్నారులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని బాలల పర్యవేక్షణ అధికారి ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని పలు దుకాణాలు, వాణిజ్య సముదాయాలు, ప్రధాన కూడళ్లలో ఆపరేషన్ స్మైల్ బృందం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఇద్దరు చిన్నారులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం పాఠశాలలకి పంపారు. పలువురు యజమానులకు అవగాహనా కలిపించారు. చిన్నారులను పనిలో పెట్టుకుంటే చట్ట రిత్యా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణరెడ్డి, సామజిక కార్యకర్త మమత, పోలీస్ సిబ్బంది షౌకత్, నరేష్, చిన్నయ్య, వజ్రమ్మ పాల్గొన్నారు.

బడి బయట పిల్లల సర్వే

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఓఎస్‌సీ సర్వేలో భాగంగా శనివారం మండలంలోని కనకాపూర్ గ్రామ శివారులో ఇటుక బట్టీల వద్ద పిల్లలను ఆరుగురిని గుర్తించామని సీఆర్పీలు సుధాకర్, మహేందర్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే జనవరి 6వ తేది నుండి 18వ తేదీ వరకు బడి బయట పిల్లలను బడిలో చేర్పించే లాగా సర్వే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సర్వే చేపట్టినట్టు తెలిపారు. 6 నుండి 14 సంవత్సరాల బాల బాలికలు, 18 సంవత్సరాలలోపు వికలాంగుల బాలబాలికలను గుర్తించడానికై సర్వే చేస్తున్నట్టు పేర్కొన్నారు. బడిబయట, బడి మానేసిన విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అవగాహనా కలిపించారు.

వివేకానంద విగ్రహ పరిసరాల పరిశీలన

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వెళ్లే మార్గం ప్రధాన కూడలిలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహ ప్రాంతంలోని పరిసరాలను శనివారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. జనవరి12న వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహం వద్ద స్థలాన్ని శుభ్రం చేయించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని అధికారుల సూచించారు. రానున్న రోజుల్లో విగ్రహ ప్రాంతాన్ని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. చైర్మెన్ వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి, కమిషనర్ అరిగెల సంపత్, టీపీఎస్ నవీన్, సానిటరీ ఎస్సై దేవిదాస్, స్థానిక కౌన్సిలర్ అడప విజయలక్ష్మి పోశెట్టి, కౌన్సిలర్స్ పూదరి రాజేశ్వర్, తౌహీద్ ఉద్దీన్ రవ్వు, శంకర్ పతి, కోఅప్షన్ సభ్యులు చిలుక గోవర్ధన్, ట్రాఫిక్ ఎస్సైలు దేవేందర్, రాజశేఖర్, మున్సిపల్ సానిటేషన్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జీసీడీఓ ఛాయ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం, చేసిన పక్షుల పంజరం, వంకాయతోట అవరణలో నాటిన మొక్కలు చెట్లను చూసి చాలా బాగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయుడు, సిబ్బందిని అభినందించారు. అనంతరం స్టాక్ రూం, స్పోర్ట్ రూం, మరుగుదొడ్లు, ల్యాబ్‌ను పరిశీలించారు. క్రీడతో పాటు గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, పీడీ విశ్వనాథ్, సిబ్బంది మల్లు, కైలాష్, శివాజీ, చంపావతి, సునీత, రాజు, రవీందర్, బాలాజీ ఉన్నారు.

పంచాయతీకి నిధుల సమాచారం ఇవ్వండి

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని అడెల్లి గ్రామపంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు, ఇప్పటివరకు ఖర్చు వివరాలను ఇవ్వాలని అడెల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు శనివారం ఎంపీడీఓ సరోజను సమాచార చట్టం కింద దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ గ్రామపంచాయతీ ఏర్పాటు నాటి నుండి నేటి వరకు నూతనంగా ఇండ్లు నిర్మించుకోవాడానికి వచ్చిన ధరఖాస్తులు, అనుమతులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరారు. ఉపాధిహామీ చట్టం కింద ఎంతమంది పనిచేస్తున్నారు. వాటి పట్టిక గ్రామపంచాయతిలో ఎంతమంది పనిచేస్తున్నారు. హాజరు వివరాలు సమాచారం ఇవ్వమని కోరారు. ఎంపీడీఓను కలిసిన వారిలో దండు సాయన్న, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

పట్టణంలోని ప్రదక్షిణ ఫిన్ టెక్ ప్రయివేట్ లిమిటెడ్ ఫైనాన్స్‌లో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల వినయ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ అజయ్ బాబు తెలిపారు. శనివారం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘటన వివరాలను వెల్లడించారు. నిందితుడు కడెం, దస్తురాబాద్ మండలాలలోని ప్రజల వద్ద నెలసరి ప్రీమియం రికవరీ చేసిన డబ్బులను సంబంధిత కార్యాలయంలో డిపాజిట్ చేయలేదని తెలిపారు. రూ.లక్షా 60వేల 592 రూపాయల దుర్వినియోగానికి పాల్పడినట్లు యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా డబ్బులు సొంత ఖర్చులకు వాడుకున్నది నిజమేనని, 70వేల నగదును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. రికవరీ చేసిన డబ్బులను పంచుల ముందు సీజ్ చేశామని తెలిపారు. అలాగే ప్రయివేట్ ఫైనాన్స్‌లలో ఉద్యోగులను చేర్చుకునే ముందు వారి పూర్తి వివరాలను తెలుసుకొని సత్ప్రవర్తన కలిగిన వారిని చేర్చుకోవాలని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా అజయ్ బాబు సూచించారు. ఈ సమావేశంలో సీఐతో పాటు ఎస్సై శంకర్, ఏఎస్సై రామచందర్ ఉన్నారు.

భూగర్భ జలాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కడెం

మండలంలోని ఉడుంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం భూగర్భ జల శాఖ, నిర్మల్ జిల్లా రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూగర్భ జలాల సమాచారం కార్యకలాపాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భూగర్భ జల శాఖ నిర్మల్ జిల్లా ఏడి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ భూగర్భ జలాలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే భూగర్భ జలాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ నిర్మల్ జిల్లా టీపీ రాములు మాట్లాడుతూ ఉడుంపూర్ జీపీ పరిధిలో గల గ్రామాల పేద గిరిజనులకు మద్ది చెట్లపై పట్టు పురుగుల పెంపకం పరిశ్రమ ఎంతో అనుకూలమైందన్నారు. గ్రామాలలోనీ అడవులలో అనేకంగా మద్ది చెట్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే తాము గ్రామాలలోని అడవుల్లో గల మద్ది చెట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్ర లక్ష్మీ లక్ష్మణ్, ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ డీపీఓ రాజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చైతన్య, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు నాగవత్ రవీందర్, సత్తన్న వార్డు సభ్యులు, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది రుషి కేశ్, పున్నమ్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

- రెండు లీటర్ల నువ్వుల నూనె తాగిన జివితికి చెందిన ఆడపడుచు మెస్రం నాగుబాయి
- దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- జెడ్పీచైర్మెన్ రాథోడ్ జనార్ధన్



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడి బావితరాలకు అందించాలని జెడ్పీచైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం ఖాందేవుని పూజలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి, దర్బార్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడిచి మంచి విద్యనభ్యసించి పైకి ఎదగాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ పాలకమండలి చైర్మెన్ కనక లక్కేరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్ ఆలయ కమిటీ సభ్యులు తొడసం నాగోరావ్, మెస్రం రుప్‌దేవ్, కటోడా తొడసం బాపురావ్, ఆనంద్‌రావ్, తెలంగ్‌రావు, గోపాల్, గజానంద్, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, నాయకులు కనక ప్రభాకర్ పాల్గొన్నారు.

నువ్వుల నూనె తాగడం ఆనవాయితీ

మహా రాష్ట్ర జివితికి చెందిన తొడసం ఆడపడుచు మెస్రం నాగు బాయి శనివారం నిర్వహించిన మహాపూజలో రెండు లీటర్లపైన ఇంట్లో తయారు చేసిన నువ్వుల నూనె తాగింది. నూనె తాగి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. మూడు సంవత్సరాలు, మూడు సార్లు నువ్వుల నూనె తాగాల్సి ఉంటుంది. దీనితో ఎత్మబాయి మూడు సంవ్సరాల పాటు నూనె తాగడం పూర్తయింది. ఈ నూనె తాగడం వలన సంతానం, యోగం ఏదైనా మంచి జరుగుతుందని వారి నమ్మకం.



గిట్టుబాటు ధర కల్పించాలని 12న ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ 12న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని శనివారం అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పత్తికి గిట్టుబాటు ధర రోజురోజుకు క్షీణిస్తున్న నేపథ్యంలో పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతు సంఘం నాయకులు యాపల్‌గూడ, రామాయి, తంతోలి, అంకోలి, కచ్‌కంటి, భీంసరి, చాంద, జందాపూర్, ఘోట్కూరి గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన భాధ్యత కలిగి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. రైతు పంటలకు శాస్త్రీయ పద్ధతుల్లో గిట్టుబాటు ధరలు కల్పించకుండా ఆ శాస్త్రియంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీసీఐ మార్కెట్‌లో పోటీపడి పంటలను కొనుగోలు చేయడం లేదని కేంద్రం ప్రకటించిన గిట్టుబాటు ధర నిలకడగా ఉండటంలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ వ్యసాయరంగంలో స్వామినాధన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు కొండ రమేష్, విజ్జగిరి నారాయణ, దేవిదాస్, లోకారి పోశెట్టి, వినోద్, జగదీష్, స్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.



ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్


ఫిబ్రవరిలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులను పరిష్కరించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునిత అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో పీపీలు, పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించి పలు విషయాలను తెలియజేశారు. విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వాహణ, సమస్యల గురించి శాఖల వారీగా తెలుసుకున్నారు. ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత లోక్ అదాలత్‌లో కొన్ని వచ్చాయని వాటిని పూర్తి చేసేలా నెల రోజుల ముందే అధికారులతో సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలను తీసుకుంటున్నామన్నారు. రాజీపడదగ్గ కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించే లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా పోలీసులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి మాధవి కృష్ణ, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, న్యాయమూర్తులు, పీపీలు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి సంఘ అభ్యున్నతికి పాటుపడాలి

- నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

కుల సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండి సంఘ అభ్యున్నతికి పాటు పడాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తాలూకా మున్నూరుకాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ సంఘ నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. సంఘం అభివృద్ధికి తన వంతుగా సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కాళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, కోశాధికారి కైపెల్లి జైపాల్, ఎంపీపీలు గండ్రత్ రమేష్, మర్శెట్టి గోవర్ధన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రధానోపాధ్యాయులు మార్చిలో జరిగే ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చేలా దృష్టి సారించాలని డీఈఓ ప్రణీత అన్నారు. ఈ సందర్భంగా శనివారం డైట్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, నోడల్ అధికారులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్ధ్యాల పెంపు, శాల సిద్ధి కార్యక్రమంలో భాగంగా మౌళిక వసతుల కల్పన తదితర వాటిపై ప్రోజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. గతంలో నిర్వహించిన సర్వేలో అభ్యసన సామర్థ్యాల్లో జిల్లా వెనకబడి ఉండేదని, కానీ నవంబర్‌లో జరిగిన సర్వేలో మంచి రిజల్ట్ వచ్చిందని అన్నారు. మార్చిలో జరిగే ఫైనల్ సర్వేలోనూ ఇదే ప్రతిభ కనబర్చేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తొలిమెట్టు, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, పిల్లల పరీక్షల నిర్వాహణ, మార్కుల నమోదులను ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో టీఎల్ఎం మేళాలు జరిగాయని, త్వరలోనే జిల్లాలో కూడా నిర్వహిస్తామని, తేదిలను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓలు సెక్టోరల్ అధికారి కంటె నర్సయ్య, సూరజ్, సుజాత్ ఖాన్, హెచ్ఎంలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దక్షిణ ముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందన్నారు. అందులో భాగంగానే యాదాద్రి ఆలయాన్ని కోట్లాది రూపాయల వ్యయంతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు అజయ్, స్వాగత్, పండ్ల శ్రీను, బండారి దేవన్న, పసుపుల రాజు, న్యాయవాది శ్రావణ్ నాయక్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్-2023ను తహసీల్దార్ కరీం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలోని లోటు పాట్లను వెలికితీస్తూ, ప్రజా జీవనశైలిని, ప్రజా అవసరాలను, ముందు తరాల భవితవ్యాన్ని గురించి రాస్తు పత్రికలు ప్రజా సంక్షేమం కొరకు ఎంతగానో పాటు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో మీడియా ప్రభావం ఎంతగానో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఆర్ఐ సంతోష్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఎంపీఓ అజీజ్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. శనివారం మండలంలోని బాబాపూర్ గ్రామంలో ప్రజలవద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులు కోరిన సమయానికే గ్రామానికి బస్సులు నడుపుతున్నామని అన్నారు. విద్యార్థులు తప్ప ప్రయాణికులు ఎవరు బస్సులో ప్రయాణించడం లేదని ఆటోలను అదుపు చేస్తే గ్రామానికి అదనపు ట్రిప్పులు పెంచుతామని డిపోమేనేజర్ తెలిపారు. గ్రామంలో అర్హులయిన 20 మంది వికలాంగులకు 50శాతం రాయితో కూడిన బస్‌పాసులు అందించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, ఆర్టీసీని ఆదరించండని అన్నారు. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవిద్య, వీడీసీ సభ్యులు, గ్రామప్రజలు, ఆర్టీసీ సిబ్బంది ఎల్.నర్సయ్య, టీవీ రమణ పాల్గొన్నారు.

టెక్నికల్ అసిస్టెంట్ల నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్

ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ల నూతన సంవత్సర డైరీని శనివారం కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో సాంకేతిక సహాయకుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని చాలా కష్టపడి పని చేయాలని సూచించారు. జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఏపీడి ప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సుధాకర్, గంగా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

టీపీసీసీ ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశంలో జిల్లా నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గ సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా నుండి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. టీపీసీసీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జగన్‌లాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో జనవరి 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే యాత్ర ఫర్ చేంజ్ హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బూత్ స్థాయిలో తెలుసుకుని ప్రభుత్వంపై జంగ్ సైరన్ యాత్ర ఫర్ చేంజ్ విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఆదివాసీ విభాగం వైస్ చైర్మెన్ నరేష్ జాదవ్, టీపీసీసీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భరత్ చౌహన్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మెన్ సెడ్మకి ఆనంద్ రావ్ పాల్గొన్నారు.

మిట్టల్ జిన్నింగ్‌లో సీసీఐ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండంలోని సమ్మక ఎక్స్‌రోడ్ దగ్గర ఉన్న మిట్టల్ జిన్నింగ్‌లో సీసీఐ కేంద్రం ఏర్పాటు చేశామని నిర్వాహకులు లక్ష్మణ్ తెలిపారు. ఈ జిన్నింగ్‌లో కమర్షియల్ కొనుగోలును ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. రైతులు దళారులకు అమ్మి తూకంలో, ధరల్లో మోసపోవద్దని సీసీఐకి అమ్మాలని కోరారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-నార్నూర్

కనీస సౌకర్యాలు కల్పించాలని మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో పర్నిచర్ కొరత, భగీరథ నీటి వసతి కల్పించాలని శనివారం ఎమ్మెల్యే ఆత్రం సక్కును కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ అధ్యాపక సిబ్బంది వినతిపత్రాన్ని అందించారు. దీనితో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ జీఓ వెంటనే విడుదల చేయాలని, ఈ విషయాన్ని సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కళాశాల ఇన్‌ఛార్జి బాలాజీ కాంబ్లే అధ్యాపకులు నరేష్, వెంకట రమణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్, సుజాత, శారద ఉన్నారు.

డిగ్రీ పరీక్షలు రాసేందుకు విద్యార్థులతో వెళ్తున్న ఆటోబోల్తా

నవతెలంగాణ-కడెం

డిగ్రీ పరీక్షలు రాసేందుకు ఆటోలో వెలుతున్న విద్యార్థుల ఆటో బొల్తా పడి విద్యార్థులకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని ధర్మాజీపేట్ గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దస్తురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు ఖానాపూర్ పట్టణంలోని ఓ ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో పరీక్ష రాసేందుకు ఆటోలో వెలుతుండగా కడెం మండలం ధర్మాజీపేట్ వద్ద ఆటోకు కుక్కలు అడ్డం రావడంతో ఆటో బొల్తాపడింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఈ ప్రమాదంతో 9 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారిగా ఆందోళనకు గురై ఆస్పత్రికి చేరుకొని పరిస్థితులను తెలుసుకొని కన్నీరు మున్నీరయ్యారు.

పురుగులమందుతాగి యువతి ఆత్మహత్య

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

పురుగులమందుతాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కమ్మర్‌గాం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..దుర్గం దస్రుబాయి(22) కోసం కుటుంబ సభ్యులు వెతుకుతుండగా గ్రామ శివారులో మృతి చెంది ఉన్నట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పురుగులమందు తాగి ఆమె మృతి చెందినట్టు ధృవీకరించారు. శనివారం మృతదేహాన్ని సిర్పూర్(టి) సామాజిక ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. తల్లి శకుంతల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే తన కూతురిది ఆత్మహత్య కాదని, హత్య చేశారని తల్లి ఆరోపిస్తోంది. దీనిపై పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆమె కోరారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 08 జనవరి 2023

ద్విచక్ర వాహనం పైనుండి పడి వృద్ధురాలి మృతి

నవతెలంగాణ - బెజ్జూర్

ద్విచక్ర వాహనం పైనుండి పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాపన్నపేట గ్రామానికి చెందిన తొర్రెం మొండక్క(70) అదే గ్రామానికి చెందిన రౌతు కిరణ్ ద్విచక్రవాహనంపై వస్తోంది. పాపన్నపేట రహదారిపై గుంతలు ఉండడంతో చర్చి సమీపంలో ద్విచక్ర వాహనం పైనుండి కింద పడింది. దీంతో మొండక్కకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాగజ్‌నగర్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

హక్కుపత్రం దక్కేదెప్పుడో..?

- సర్వే పూర్తితోనే నిలిచిపోయిన ప్రక్రియ
- గడువు ముగిసినా పట్టాల జారీపై కనిపించని స్పష్టత
- తదుపరి చర్యలపై ప్రభుత్వం నుంచి రాని మార్గదర్శకాలు
- ఎప్పుడిస్తారో తెలియక పోడుదారుల్లో అయోమయం

అనేక ఏండ్లుగా పోడు భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గిరిజన, గిరిజనేతరుల సమస్య కొలిక్కి రావడం లేదు. ఏండ్లుగా హక్కు పత్రాలు లేక ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతూనే ఉన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా పోడు భూముల గుర్తింపు సర్వే చేపట్టింది. అక్టోబర్ ప్రారంభమైన ఈ సర్వే నవంబర్ వరకు కొనసాగింది. వీటిని పరిశీలించి డిసెంబర్‌లో అర్హులకు హక్కుపత్రాలు జారీ చేస్తామని ప్రభుత్వం తొలుత స్పష్టం చేసింది. కానీ వివిధ కారణాలతో ఆలస్యమైన పోడు భూముల సర్వే అక్కడికే పరిమితమైంది. దరఖాస్తుదారుల భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేసిన అధికారులు తదుపరి ప్రక్రియ చేపట్టడం లేదు. దరఖాస్తుల పరిశీలన..అర్హులు.. అనర్హుల గుర్తింపు తదితర వాటిని పక్కన పెట్టేసింది. దీంతో పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందడం మరింత ఆలస్యమవుతోంది. సర్వే అనంతరం చేపట్టాల్సిన విధులపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో అధికారులు సైతం మిన్నకుండిపోయారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన హక్కుపత్రాల జారీపై స్పష్టత లేకపోవడంతో పోడు సాగుదారుల్లో అయోమయం నెలకొంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోనే పోడు సాగుదారులు అత్యధికంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఉంటారు. అనేక ఏండ్లుగా పోడు భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ పోడు భూముల వ్యవహారంలో అటవీ, పోడు సాగుదారుల మధ్య తరుచూ గొడవలు జరగడం సాధారణంగా మారింది. అటవీ భూముల్లోకి వస్తున్నారని అధికారులు.. తాము ముందు నుంచీ సాగు చేస్తున్నామని పోడుసాగుదారులు పేర్కొనడం ఇరువురి మధ్య తరుచూ వివాదాలు రేగుతున్నాయి. ఈ క్రమంలో పలువురు అటవీ అధికారులు గాయపడటంతో పాటు ఆదివాసీ గిరిజనులపై కేసులు నమోదు కావడం జైలుకు వెళ్లిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల దండేపల్లి మండలం కోయపోషగూడకు చెందిన 12 మంది ఆదివాసీ మహిళలు జైలుకు వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. దీర్ఘకాలికంగా ఉన్న పోడు సమస్యకు పరిష్కారం చూపించాలని సర్వత్రా డిమాండ్లు వినిపించడంతో ప్రభుత్వం స్పందించింది. కిందటేడాది 2005 కంటే సాగులో ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఇందుకు గ్రామాల వారీగా ఎఫ్ఆర్‌సీ కమిటీలు వేసింది. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటుచేసి అంచెలంచెలుగా వీటి పరిశీలన, హక్కుపత్రాల జారీ చేపట్టాలని భావించింది. కానీ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోడు సాగుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటికి సంబంధించి క్షేత్రస్థాయి సర్వే పూర్తిచేశారు. కానీ ఈ ప్రక్రియ కేవలం సర్వేకే పరిమితం కావడం పట్ల పోడు సాగుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

గడువు ముగిసినా స్పష్టత కరువు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పోడు సర్వే అక్టోబర్‌లో ప్రారంభమై నవంబర్ చివరి వరకు కొనసాగింది. గ్రామాల వారీగా అటవీ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో పాటు ఎఫ్ఆర్‌సీ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లి అన్ని కోణాల్లో భూములను సర్వే చేశారు. ఈ నివేదికను వారి ఉన్నత కమిటీకి అందజేశారు. తదుపరి కమిటీలు దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులెవరు..అనర్హులెవరో తేల్చాల్సి ఉంటుంది. డిసెంబర్‌లో పరిశీలన చేసి ఈ నెలాఖరు వరకు హక్కుపత్రాలు జారీ చేస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. కానీ ప్రభుత్వం నుంచి వీటికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు



నార్నూర్‌లో పోడు సర్వే(ఫైల్)

రాకపోవడంతో తదుపరి ప్రక్రియ ప్రారంభం కావడం లేదు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ అటవీ అధికారి హత్యకు గురికావడం..తమకు రక్షణ లేదని అటవీ అధికారులు నిరసన తెలుపడంతో ఈ ప్రక్రియకు ఆటంకం ఏర్పడిందని తెలుస్తోంది. ప్రభుత్వం సైతం హక్కు పత్రాల జారీ విషయమై ఎలాంటి స్పష్టతనివ్వకపోవడంతో పోడు సాగుదారుల్లో ఆందోళన నెలకొంది.

ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం..!

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక ఏండ్ల నుంచి పోడు భూమిని సాగు చేసుకొని జీవిస్తున్న గిరిజన, గిరిజనేతరులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. పోడు భూములకు పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రైతుబీమా, బ్యాంకుల్లో పంట రుణాలు, వివిధ రకాల సబ్సిడీలను నష్టపోతున్నారు. భూమి ఉన్నా ప్రయోజనం లేని పరిస్థితి వారికి ఎదురవుతోంది. దీంతో ఏండ్లుగా పట్టాలు జారీ చేయాలని ఆదివాసీ గిరిజనులు, గిరిజనేతరులు పోరాడుతున్నారు. కానీ సమస్యకు మాత్రం త్వరగా పరిష్కారం లభించడం లేదు. మరోపక్క ప్రస్తుత దరఖాస్తు దారుల్లో ఎందురు అర్హులవుతారో.. అనర్హులెవరో తెలియకపోవడంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఈ పోడు భూముల సమస్యను త్వరగా పరిష్కరించాలని వివిధ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం తదుపరి ప్రక్రియ ఎప్పుడు చేపడుతుందా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు, వీటికి సంబంధించిన భూమి వివరాలు

జిల్లా	దరఖాస్తులు	భూమి(ఎకరాల్లో)
ఆదిలాబాద్	18,884	72,592
కుమురంభీం	26,707	96,126
మంచిర్యాల	11,774	96,126
నిర్మల్	8666	24,992

ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే చేపడుతాం : వరుణ్‌రెడ్డి, ఐటీడీఏ పీఓ



ఉమ్మడి జిల్లాలో పోడు సర్వే పూర్తయింది. ఇందులో అర్హులెవరో అనర్హులెవరో జిల్లా కమిటీ తేల్చాల్సి ఉంటుంది. తదుపరి చేపట్టబోయే ప్రక్రియపై ప్రభుత్వం నుంచి స్పష్టమై మార్గదర్శకాలు రావాల్సి ఉంది. ఇవి రాగానే మిగితా క్రతువు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

హామీల అమలులో విఫలం



నవతెలంగాణ- మంచిర్యాల

బీఆర్ఎస్ హామీల అమలులో విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్‌రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తల మహా సమ్మేళనంలో భాగంగా మంచిర్యాలలో శనివారం రఘునాథ్ ఆధ్వర్యంలో పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి అసెంబ్లీలోని 279 పోలింగ్ బూత్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ అసెంబ్లీలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రస్తుతం బీఆర్ఎస్ అభివృద్ధి చేయడంలో విఫలమయ్యాయన్నారు. రెండు పార్టీలు అభివృద్ధిని మరిచి ప్రజల సొమ్మును దోచుకున్నారే తప్ప మంచిర్యాలను అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో రైతులకు, మంచిర్యాల అభివృద్ధికి, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పని చేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి పల్లె గంగారెడ్డి, గోనె శ్యామ్‌సుందర్‌రావు, పురుషోత్తం జాజు, పోనుగోటి రంగారావు, పెద్దపెల్లి పురుషోత్తం, తోట మల్లికార్జున్, రజినిష్ జైన్, ఆనంద్ కృష, ఆకుల అశోక్ వర్ధన్, కర్ర శ్రీధర్, మోటపలుకుల తిరుపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి సంఘం ఎన్నిక

నవతెలంగాణ - దహెగాం

బీఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు రేగుల రాజు తెలిపారు. మండలాధ్యక్షుడిగా కంబాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా కోలపురి రవి, ఉపాధ్యక్షులుగా పోతరాజుల చంద్రశేఖర్, కోశాధికారిగా ఇప్ప ప్రవీణ్, కార్యనిర్వహణ అధికారిగా బాసిక తిరుపతి, సలహాదారుగా రాచకొండ రాజుతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆదివాసీ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - కౌటాల

ఆదివాసీ ఉపాధ్యాయుల క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ప్రాంగణంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, ఐటీడీఏ డైరెక్టర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కాలసూచిక ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు గావుడె హన్మంతు, గొడం నానాజీ, ఆదివాసీ ఉపాధ్యాయులు ఎడ్ల తిరుపతి, సాయినాథ్, గట్టు సుశీల, అశోక్, అంతయ్య, దేవయ్య, రాములు, విజయ్, ప్రదీప్, గంగారాం, రావూజీ, మధుకర్, శ్యాంరావు, సదాశివ్, భాగ్యలక్ష్మి, సరోజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టాలెంట్ షోలో మండల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-లోకేశ్వరం

తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు రాణించారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు బి.చైతన్య మొదటి స్థానం, బి.అక్షయ మూడవ స్థానంలో నిలిచారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి.వినీష్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ పర్యవేక్షణలో అన్ని విభాగాల్లోనూ టాప్ 71 కైవసం చేసుకుని ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయిలో సత్కరించి అభినందించారు.

సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

సీఐటీయూ నూతన కమిటీని జిల్లా నాయకుడు కృష్ణమాచారి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల కన్వీనర్‌గా చంద్రశేఖర్, కోకన్వీనర్‌లుగా చంద్రకళ, శ్రీలతను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి, శిరీష, కమల, రవి, రాజమణి, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌లో పేరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-ఖానాపూర్

పట్టణంలోని శ్రీరామ్‌నగర్ నాలుగో వార్డులో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆధార్ కార్డులు సేకరించి ఆయుష్మాన్ భారత్ కార్డులో వివరాలను నమోదు చేశారు. కాలనీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఖానాపూర్

పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయ నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండాడి నాగేందర్‌రావు, ఉపాధ్యక్షులుగా లాండేరి రమేష్, అంకం శ్రీనివాస్, చింతపండు శ్రీనివాస్, అంకం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆయిలేని రంజిత్‌రావు, కోశాధికారిగా కదలాపురం గంగనర్సయ్య, ప్రచార కార్యదర్శిగా కోమటిపల్లి మధుకర్, నవీన్, ముఖ్య సలహాదారులుగా కల్వకుంట్ల నారాయణరావు, ఆయిలేని అశోక్‌రావు, కోమటిపల్లి వేణుగోపాల్, మారుతి, బిసి రాజన్న ఎన్నికయ్యారు. మహిళా మండలి అధ్యక్షురాలిగా పద్మ, సభ్యులుగా గంగమణి, లక్ష్మి, అనసూయ, నీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆరోగ్య పరిరక్షణకు రాగిజావ

- ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రాగిజావ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ కర్ణాటక సద్గురు మధుసూదన సాయి సౌజన్యంతో ఉచితంగా అందించ తలపెట్టిన రాగిజావ పంపిణీ ప్రారంభ కార్యక్రమం బూరుగుడ పాఠశాలలో నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి జావ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న అదనపు తరగతుల్లో రాగి జావ పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 720 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 42వేల మంది విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయడానికి నిర్ణయించిన సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కర్ణాటక కార్యదర్శి ఆనంద్ కదారి, జిల్లా విద్యాధికారి అశోక్, మండల విద్యాధికారి మనుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయబాబు, జెడ్‌పిటిసి అరిగెల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ మాధవి, ఎంపిటిసి రమేష్, ఉప సర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ నిలిపేయాలి

నవతెలంగాణ - వాంకిడి

సాంకేతిక లోపం తలెత్తడంతో రేషన్ షాపుల్లో లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయొద్దని తహసీల్దార్ రెహీమొద్దీన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణీని నిలిపేశామని, తదుపరి తేదీ వచ్చే వరకు మండలంలోని డీలర్లు రేషన్ బియ్యం పంపిణీ చేయొద్దని పేర్కొన్నారు. డీలర్లు సహకరించాలని కోరారు.

10 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

నవతెలంగాణ - దహెగాం

మండలంలోని హత్తిని గ్రామ శివారులో పేకాట స్థావరంపై శుక్రవారం రాత్రి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జర్పుల కుమార్, దరావత్ తిరుపతి, సుంకరి శ్రావన్‌కుమార్, పెద్దల సురేష్, చప్పిడి రవి, కార్నాదం అంజన్న, సోమిశెట్టి విఘ్నేశ్, పుప్పాల నవీన్, రెడ్డి శ్రీను, మోర్లె పున్నాన్ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.24,800తో పాటు ఐదు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట ఆడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభ్యర్థులకు న్యాయం చేయాలి



రెబ్బెన : ప్రభుత్వం మొండివైఖరి వీడి ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ తిర్యాణి మండలాధ్యక్షుడు రాజేష్ అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిని నిరసిస్తూ తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట గ్రామంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1600, 800 మీటర్ల రన్నింగ్‌లో క్వాలీఫై అయిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు అనుమతించాలనే హైకోర్టు ఉత్తర్వులు అనుసరించాలన్నారు. అలాగే మల్టిపుల్ ప్రశ్నలకు 7మార్కులు కలపాలన్నారు. ప్రిలిమ్స్ పరీక్షలో తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తప్పుడు నిర్ణయాల మూలంగా వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయారన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గణేష్, నరేష్, నితిన్, నాగేష్ పాల్గొన్నారు.

వైద్యులకు పీఓ వరుణ్‌రెడ్డి అభినందనలు



ఉట్నూర్ : ఉట్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన పరిస్థితుల్లో తొలిసారిగా శస్త్ర చికిత్స ద్వారా కాన్పు విజయవంతం చేయడం పట్ల ఆస్పత్రి వైద్యులను ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి అభినందించారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. బాలింతతో మాట్లాడారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో వైద్య చికిత్సలకు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు ఐటీడీఏ ద్వారా అందిస్తామని తెలిపారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్ ఉపేందర్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ రాథోడ్ రవిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు శ్వేత, మమత, నరేందర్, మహేందర్, సతీష్, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 9,10,11 మూడు రోజులు జరగనున్నాయి. ఏర్పాట్లను కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ, అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబుతో కలిసి సెయింట్ థామస్, గౌతమ్ మోడల్ స్కూల్, విజయ హైస్కూల్, డ్యాంగాపూర్ ఎస్ఆర్ ప్రైమ్ స్కూళ్లలో పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. మొదటిసారిగా రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లాలో నిర్వహిస్తున్నామని, ప్రదర్శనను జనవరి 9న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. 33జిల్లాల నుండి వచ్చే విద్యార్థులకు, గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా వసతి, భోజన సదుపాయంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పేర్కొన్నారు. 25 భోజన కౌంటర్లు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విఐపిలకు విడివిడిగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట డీఈఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్‌లు సుభాష్ చందర్, ప్రభాకర్, సెక్టోరల్ అధికారి పద్మ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.

11న సంత్ సేవాలాల్ దీక్షభూమి యాత్ర



నవతెలంగాణ - జైనూర్

ఈ నెల 11న నిర్వహించనున్న సంత్ సేవాలాల్ దీక్షభూమి యాత్రను విజయవంతం చేయాలని గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గణపతి, ప్రధాన కార్యదర్శి జాదవ్ దయాకర్ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ 44వ దినోత్సవమన్నారు. సేవాలాల్ మహారాజ్ దీక్షభూమి జాతరకు 28 రాష్ట్రాల నుండి బంజారా, లంబాడా ప్రజలు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ దీక్షభూమి జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంత్ సేవాలాల్ దీక్షభూమి జాతరకు వచ్చే లంబాడీ మహిళలు సంస్కృతి సాంప్రదాయాల వేషంలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతర ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలం కొత్తపల్లిలో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా ఇన్‌చార్జి రవీందర్, రాథోడ్ రవీందర్, మహిళా నాయకురాలు కమలాబాయి, నాయకులు రాంచందర్, జగదీష్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం వద్దంటూ ఆదివాసుల ఆందోళన



నవతెలంగాణ - కౌటాల

మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో స్టేడియానికి కేటాయించిన భూమిలో ప్రాంగణం నిర్మించవద్దంటూ శనివారం గిరిజనుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కొన్నేండ్లుగా కుమురం భీం స్టేడియంగా నామకరణం చేశారని, అధికారులు ఆదివాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో క్రీడా ప్రాంగణం నిర్మించాలని కోరారు. ఆదివాసీ భవన్ నిర్మించడానికి ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ మునావర్ షెరీఫ్‌ను వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణానికి కేటాయించడం జరిగిందని, పనులను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఏదైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ పనులకు ఆటంకం కల్గిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ధర్నాలో ఆదివాసీ నాయకులు ఎర్మా సుధాకర్, తలాండే దిలీప్, నైతం విజయ్, గిరిజనులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం



రెబ్బెన: ఎక్స్‌రోడ్డు వంతెన పైనుండి శుక్రవారం రాత్రి మూడు పక్క ఫిల్లర్లు కింద పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణహాని జరగలేదు. రేపల్లెవాడ నుండి వాంకిడి వరకు నిర్వహిస్తున్న ఎన్‌హెచ్ జాతీయ రహదారి పనులు చేస్తున్న డీబీఎల్ కంపెనీ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఎలాంటి సూచికపు బోర్డులు పెట్టకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపడుతూ ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణిస్తుంటే ధుమ్మూధూళిలో రోడ్డు కనపడక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్ మాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా పనులు చేపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డీబీఎల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంబ్లే నాందేవ్ సేవలు మరువలేనివి

నార్నూర్ : దివంగత డీసీసీబీ మాజీ చైర్మెన్ కాంబ్లే నాందేవ్ చేసిన సేవలు మరువలేనివని నాయకులు కుమ్ర న్యానేశ్వర్, అరికెల కేశవ్ అన్నారు. శనివారం గుంజాల, తాడిహత్నూర్ గ్రామంలో 77వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజలకు సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రభుత్వం వారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విష్ణు నాయకులు సూరజ్ జాదవ్, కోటగిరి విశాల్, సుభాష్, సాంబయ్య, రాజ్ వీర్, మోసిన్, దిగాంబర్, అశోక్, సాహెబ్, వినోద్ పాల్గొన్నారు.



బాధితులను పరామర్శించిన జెడ్పీటీసీ

తలమడుగు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి శనివారం వారి కుటుంబాలను పరామర్శించారు. ఖోడద్ గ్రామానికి చెందిన చిల్కూరి నారాయణరెడ్డి, అదే గ్రామానికి చెందిన తలర్ల సంతోష్ తల్లి పల్లి(బి)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మామూళ్ల నడిపెన్న, అదే గ్రామానికి చెందిన మోరపక కేశవ్ బార్య, కాకర్ల చిన్నయ్య మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కోఆప్షన్ సభ్యులు బాబుఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్‌రావు, సంతోష్, దేవిదాస్, విఠల్, గంగన్న, సంజీవ్, లింగారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



పవర్ ప్లాంట్ కార్మికులకు న్యాయం చేయాలి

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత
- కార్మికుల దీక్షకు ప్రజా సంఘాల మద్దతు

నవతెలంగాణ-మంచిర్యాల

శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులకు యాజమాన్యంతో పాటు ప్రభుత్వం న్యాయం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత డిమాండ్ చేశారు. పాత మంచిర్యాల రంగంపేటలోని శాలివాహన ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరింపజేయాలని, ప్లాంటును తిరిగి నడిపించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు జిల్లా కేంద్రంలోని ఐబి జేఏసీ వేదిక వద్ద శనివారం నిరాహార దీక్షను చేపట్టారు. కార్మికుల దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఐ(ఎం), సీఐటీయూ, ఐఆర్‌సిపి, బిఎంఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే శాలివాహన ప్రాజెక్టుతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకోకపోవడంతో యాజమాన్యం కంపెనీలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసి ప్రాజెక్టును మూసివేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎసిసి సిమెంట్ కంపెనీ యాజమాన్యం మార్పిడితో మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. శాలివాహన ప్రాజెక్టు కూడా మూసివేసి ఆ స్థలాన్ని రియల్ ఎస్టేట్‌గా మార్చాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం శాలివాహన ప్రాజెక్టుతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకోవాలని, యాజమాన్యం మొండివైఖరి విడనాడి విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని కోరారు. కార్మికులకు మూడు నెలల ఆర్థిక ప్రయోజనాలు పాటు గత నెల వేతనం చెల్లించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, గోమాస ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మున్సిపల్ ప్రతిపక్ష ఉప నాయకుడు వేములపల్లి సంజీవ్, మజీద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామగిరి భానేశ్, ఆది సంజీవ్, సింగిల్ విండో డైరెక్టర్ తూముల వెంకటేష్, పూదరి ప్రభాకర్, తిరుపతి, రఫీ, పురేళ్ల రాజన్న, పుట్ట లావణ్య, లలిత, సరస్వతి, పవర్ ప్లాంట్ కార్మిక సంఘం నాయకులు శెట్టి శ్రీనివాస్, కుంటాల శంకర్, ఎడ్ల శ్రీనివాస్, నిమ్మరాజుల సత్యనారాయణ పాల్గొన్నారు.





బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కలిసికట్టుగా పనిచేద్దాం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో భారతీయ జనతాపార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనంలో వర్చువల్ విధానంలో శనివారం పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో పాల్గొన్నారు. బీజేపీ తాలుకా కన్వీనర్ వీరభద్ర చారి అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపుకై ప్రతి పోలింగ్ బూత్ కమిటీ ఎంతో ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. బూత్ కమిటీల ద్వారానే బీజేపీ అధికారంలోకి వస్తుందని, ప్రతీ ఒక్కరు బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై పోరాటం చేసి పరిష్కరించే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. పీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సరల్ యాప్‌ను ప్రారంభించారు. బలోపేతమే లక్ష్యంగా పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని గల్లీలోని పోలింగ్ బూత్ కార్యకర్తను దిల్లీలోని జాతీయ నాయకులతో అనుసంధానం చేయించేందుకే ఈ సరళ్ యాప్ రూపొందించామని బండి సంజయ్ తెలిపారు. కార్యక్రమంలో పాలక్ ధన్వాల్ సూర్యనారాయణ గుప్తా, ప్రభారి నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా ప్రధాకార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు చంకపూరి గణపతి, సిందం శ్రీనివాస్, సమీర్, ముత్తు అశోక్, చపిడి సత్యనారాయణ, కుమ్మరి తిరుపతి, మాచర్ల శ్రీనివాస పాల్గొన్నారు.

పలు సంస్థలతో ఆర్జీయూకేటీ అవగాహన ఒప్పందం



నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్శిటీ హైదరాబాద్‌కు చెందిన పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధక సంస్థ, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాలతో శనివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ వాణీప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కట్ట నర్సింహారెడ్డి తో వేర్వేరుగా అవగాహన ఒప్పంద పత్రాలపై ఆర్జీయూకేటి యూనివర్శిటీ డైరెక్టర్ సంతకాలు చేసి ఒప్పంద పత్రాలు మార్చుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ డైరెక్టర్ సతీష్‌కుమార్, జేఎన్టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్, ఆర్జీయూకేటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ చంద్రశేఖర్, అసోసియేట్ డీన్ సృజన, వినోద్, రాకేష్‌రెడ్డి, అడిషనల్ చీఫ్ వార్డెన్ సృజన పాల్గొన్నారు.

బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి పని చేయాలి : బీజేపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావలంటే బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి పని చేయలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అన్నారు. శనివారం అసెంబ్లీ నియోజవకర్గాల్లో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనాన్ని వర్చువల్ ద్వారా నిర్వహించారు. శనివారం ఎస్టీయూ భవన్‌లో పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేయగా రాష్ట్ర అధ్యక్షుడు బూత్ కమిటీ అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా వ్యవహరించాలో దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు బీజేపీ అధికారంలోకి వచ్చిన ప్రాంతాల్లో బూత్ కార్యకర్తల కష్ట ఫలం ఎక్కువ ఉందన్నారు. అదే తరహాలో తెలంగాణలో కూడా బూత్ స్థాయి అధ్యక్షులు మరింత కష్టపడి పని చేస్తే తెలంగాణలో కూడా అధికారంలోకి బీజేపీ వస్తుందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ప్రబారీ బద్దం లింగారెడ్డి, పార్టీ నాయకులు లాలామున్న, ఆధినాథ్, ప్రవీణ్, సునంద రెడ్డి, ధోని జ్యోతి, సోమ రవి, ముకుంద్, నగేష్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్

నవతెలంగాణ-నార్నూర్

ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఒక వరమని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొతుబాయి ప్రభాకర్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, తహసీల్దార్ దుర్వా లక్ష్మణ్, డిప్యూటీ. తహీసీల్దార్ అమృత్ లాల్, సర్పంచ్‌లు యూర్వేత రూపదేవ్, ఆత్రం పరమేశ్వర్, జాదవ్ సునీత, రాథోడ్ గోవింద్, రుపదేవ్, కైలేశ్వరి సాగర్, ఎంపీటీసీ పరమేశ్వర్, స్థానిక సర్పంచ్ గజానంద్, కోఆప్షన్ మెంబర్ దస్తగిర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ



నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని మాదవాయిగూడ నుండి పాత మాదవాయిగూడ వరకు రూ.6 లక్షల నిధులతో, మాదవాయిగూడ నుండి జెండగూడ వరకు రూ.10 లక్షల నిధులతో (ఎఫ్‌డీఆర్) రోడ్డుకు శనివారం ఎంపీపీ జుమ్మిడి సౌందర్య భూమిపూజ చేశారు. అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. అందులో భాగంగానే రోడ్డు సౌకర్యం కల్పించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ డోబె పార్వతి, ఉప సర్పంచ్ గోపాల్, నాయకులు తులసీరాం, రవీందర్, విలాస్, సంతోష్, మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

మండలంలోని పోతెపెల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు చదవడంలో మెలకువలు నేర్పించడంతో పాటు విద్యలో ముందుండాలని సూచించారు. అనంతరం మన ఊరు మన బడిలో త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీవల్లి, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ - బెజ్జూర్

ఈ నెల 9న మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సకారాం, నాయకులు డోకె వెంకన్న కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 9న ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని, మండలంలోని ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయ సమ్మేళన సభకు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్రంగి రామకృష్ణ, నాయకులు జావీద్, చిప్పకుర్తి దేవాజీ, తంగడిపెల్లి మహేష్, శేఖర్, శౌకత్ అలీ, రాజేష్ పాల్గొన్నారు.

7వ రోజుకు చేరిన మెస్రం మహా పాదయాత్ర

- 10న హక్కిన మడుగులో గంగపూజ

నవతెలంగాణ - జైనూర్

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద పండుగ నాగోబా మహాపూజ కోసం పవిత్రమైన గంగజలం కోసం గోదావరి హక్కిన మడుగుకు బయలుదేరిన మెస్రం వంశీయుల పాదయాత్ర శనివారం మండలంలోని లేండిజాల నుండి బయలుదేరింది. ఈ నెల 1న కేస్లాపూర్ నుండి కాలినడకన బయలుదేరిన మెస్రం వంశీయులు 6న మండలంలోని లేండిజాల గ్రామంలో బస చేశారు. శనివారం ఉదయం కలశం దేవతకు గ్రామస్తులు మెస్రం వంశీయుల పాదచారులకు ఘన స్వాగతం పలికి ఆదివాసీ సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆదిత్యమిచ్చి గ్రామస్తులు అతిథులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం గోదావరి రాచమర్యాదలతో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ప్రత్యేక పూజలో జైనూర్ ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాద్, సర్పంచ్ కూసం రాము, కలశం పూజ నిర్వహించారు. అనంతరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో భారీ ఎత్తున వచ్చిన మెస్రం వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన పూజారి మెస్రం కోసు, దాదారావు, తిరుపతి, లేండిజాల గ్రామపెద్దలు బాజీరావు, భీంరావు, పాలక్‌రావు, అంబాజీరావు, తానాజీ పాల్గొన్నారు.



ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్, కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ- మంచిర్యాల

గతంలో ఎన్నడూ లేనివిధంగా నిబంధనల పేరుతో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎన్నడూ లేని విధంగా పరుగుపందెం నిర్వహించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పరీక్షలలో ఏడు తప్పుడు ప్రశ్నలు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. దీనిపై తెలంగాణ హైకోర్టు విద్యార్థులకు ఏడు మార్కులు కలపాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రిలిమ్స్ ప్రాథమిక మల్టీపుల్ ఛాయిస్ పరీక్షలు తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు న్యాయస్థానం ఆదేశాల మేరకు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. లేనియెడల 9న చలో ప్రగతి భవన్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల సన్నీగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపెల్లి తిరుపతి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్, నాయకులు రాహుల్, వంశీ, నాయకులు చరణ్, హేమంత్, ప్రశాంత్, తేజ, కరుణాకర్, సిద్ధార్థ, సిద్ధు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్మల్ జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి కథాంశ వివరణ, స్పెల్ విజార్డ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని కస్తూరిబా పాఠశాల, జెడ్పీఎస్ఎస్ బన్సపల్లి, జెడ్పీఎస్-ఎస్ దిలావర్‌పూర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ పోటీలలో మొదటి ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో బహుమతులు అందజేశారు. తన తండ్రి ఉపాధ్యాయులు స్వర్గీయ మోహన్ జ్ఞాపకార్థం తమ కుమారుడు శ్రీకర్ పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కొరకు ఐదువేల రూపాయలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ రామ్మోహన్, ఎస్.వామన్ రావు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల శ్రమదోపిడీ



నవతెలంగాణ - రెబ్బెన

మిషన్ భగీరథ కార్మికులకు ప్రభుత్వం చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ శ్రమదోపిడీకి గురిచేస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రవీందర్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనంతో పాటు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు నెలల వేతనాలు రాకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేతనాలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, అలా గే కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాయి, రాకేష్, దుర్గాజి, రాజు, కలీల్, గోపాల్, బాలునాయక్ పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పరీక్షలో విద్యార్థినికి ప్రథమ బహుమతి



నిర్మల్ : తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షలో వాసవి ఒలింపియాడ్‌కి చెందిన విద్యార్థిని వసుంధర దేవి నిర్మల్ జిల్లా ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా వాసవి కరెస్పాండెంట్ పోతరెడ్డి, సెక్రటరీ జగదీష్‌రెడ్డి శనివారం వసుంధరని సత్కరించి, అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

డిగ్రీ పరీక్షల్లో 15 మంది డిబార్

ఆదిలాబాద్‌టౌన్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో శనివారం రోజు జరిగిన పరీక్షల్లో పలువురు డిబార్ అయినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ అదనపు అధికారి డా.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 17 మంది డిబార్ అవ్వగా అందులో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి 15మంది ఉన్నారు. ఎవరైనా కాపీయింగ్‌కి పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

నేడు టీయూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

టీయూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని డైట్ కళాశాలలో ఈ సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేర దేవన్న హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావాలన్నారు.

నాగోబా ఆలయ చైర్మెన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా ఆలయ చైర్మెన్‌గా ఇటీవలే ఏకగ్రీంగా ఎన్నికైన మెస్రం తుకారాంను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ తన క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అంజాద్, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ కోరెంగ సుంకట్ రావ్, మెస్రం వంశీయులు, బీఆర్ఎస్ నాయకులు మారుతి, శివాజీ, సాయినాథ్, హనుమంతు, బాబు, శివాజీ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ విధానంలో అడ్మిషన్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖధికారి ప్రణీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9 నుండి 13 వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అడ్మిషన్లు స్వీకరిస్తామని తెలియజేశారు. ఉమ్మడి జిల్లా విద్యార్థులు సంబంధిత అధ్యయన కేంద్రాలలో అడ్మిషన్ ఫారం ప్రింట్‌తో పాటు ధృవపత్రాలను అందజేయాలని అడ్మిషన్ ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీయూటీఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా సహధ్యక్షుడు భానుప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి జిల్లాకు వెంటనే పంపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అప్పాజి గణేష్, గౌరవాధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి శేఖర్, సమ్మయ్య, భారతి, లక్ష్మి రమాదేవి, విజయ్ పాల్గొన్నారు.

భగవాన్ బాబా చూపిన మార్గాన్ని అనుసరించాలి

నవతెంగాణ-ఇంద్రవెల్లి

సంత్ భగవాన్ బాబా చూపిన మార్గంలో నడవాలని పీఏసీఎస్ చైర్మెన్ డోంగ్రే మారుతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో భగవాన్ బాబా వర్ధంతిని నిర్వహించారు. ముందుగా పలువురు భగవాన్ బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు తేవడానికి భగవాన్ బాబా ఎనలేని కృషి చేశారని అన్నారు. నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ఉండేవారని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సంత్ భగవాన్ బాబా చూపిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వంజారి సంఘం పెద్దలు ముస్లే కేశవ్, మారుతి మహారాజ్, ముండే రాజేశ్వర్, ముండే బాబు, మాజీ ఎంపీపీ కనక తుకారాం, గాయక్వాడ్ నారాయణ, గైను పాల్గొన్నారు.

చాత్తద శ్రీ వైష్ణవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖానాపూర్

చాత్తాద శ్రీవైష్ణవ సంఘం క్యాలెండర్‌ను శనివారం సంఘం అధ్యక్షుడు బండపాటి మనోహర్ స్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఖానాపూర్ పట్టణంలో సుభాష్‌నగర్‌కి చెందిన దివంగత వింజామర నరసింహ స్వామి జ్ఞాపకార్థం ఆమె సతీమణి క్యాలెండర్ దాత సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి, వింజామర రాజు సంధ్యారాణి, బండపాటి సంతోష్, తిరుక్కోవేల ఫణీంద్ర, తిరుక్కోవెల ప్రవీణ్ కుమార్ ఉన్నారు.